



www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం
16 ఆగస్టు 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## సాయుధ పోరాటాన్ని అణచివేశాం

- భావజాలం మాత్రం ఇంకా సవాలే
- దేశ విధానాలను ప్రభావితం చేసే 'మేధో నక్సలిజం'పై ప్రధాని ఆందోళన
- మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లపై పార్టీలకు పిలుపు
- భారత్‌ను అగ్రశక్తిగా నిలిపేందుకు 'సప్తధార' దిశానిర్దేశం
- యువత భాగస్వామ్యంతో దేశ నిర్మాణానికి పిలుపు
- పౌర రక్షణ వ్యవస్థను పునరుద్ధరించనున్నట్లు ప్రకటన
- అణుశక్తి సామర్థ్యాన్ని 2047 నాటికి 100 గిగావాట్లకు పెంచే లక్ష్యం
- ఎర్రకోట వేడుకలకు రాహుల్, ఖర్గే దూరం

దిల్లీ: దేశంలో సాయుధ నక్సలిజాన్ని చాలా వరకు అణచివేసినప్పటికీ, దాని వెనుక ఉన్న భావజాల ప్రభావం పూర్తిగా తొలగిపోలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలు, విధాన రూపకల్పన, సామాజిక ఆలోచనలపై మావోయిస్టు భావజాలం ప్రభావం చూపే ప్రయత్నాలు ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ధోరణులను గుర్తించి వాటిని ప్రజాస్వామ్య ప్రధాన స్రవంతికి దూరంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. యువతను దేశ నిర్మాణంలో క్రియాశీల భాగస్వాములుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం దిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని.. అనంతరం సుమారు 75 నిమిషాల పాటు జాతినుద్దేశించి ప్రసంగించారు. మహిళా రిజర్వేషన్లు, యువత పాత్ర, దేశ రక్షణ, అణుశక్తి, సాంకేతిక రంగం, సంస్కరణలు, ఆర్థిక అభివృద్ధి

(మిగతా 2వ పేజీలో)

## తెలుగురాష్ట్రాలకు బిగ్ అలర్ట్.. ఈ రోజు వాతావరణం ఎలా ఉండబోతుందంటే?




**తెలుగురాష్ట్రాలకు వాతావరణశాఖ కీలక సూచనలు చేసింది.**

**వాయువ్య బంగాళాఖతంలోని ఉపరితల ఆవర్తనం ప్రభావంతో నేడు ఏపీ,**

**తెలంగాణలో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవారణ శాఖ స్పష్టం చేసింది.**

కాబట్టి ఇవాళ ఏ జిల్లాల్లో వర్షాలు ఎలా ఉన్నాయో ఇక్కడ చూద్దాం.ఔమ్ఫ్ట్రవతీ తెలుగురాష్ట్రాలకు బిగ్ అలర్ట్.. ఈ రోజు వాతావరణం ఎలా ఉండబోతుందంటే?ఏపీ, తెలంగాణకు రెండు రాష్ట్రాల వాతావరణ శాఖలు మరోసారి వర్ష సూచనలు జారీ చేశాయి. వాయువ్య బంగాళాఖాతంలో సముద్రమట్టానికి 5.8 నుండి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని.. దీని ప్రభావంతో నేడు అటు తెలంగాణ ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతవారణ శాఖ తెలిపింది.ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ప్రకారం.. ఆదివారం ఉత్తర కోస్తా, యానాం, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, మరి కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. అలాగే ఇంకొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు కురవొచ్చని తెలిపింది. అలాగే గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది.బంగాళాఖాతంలోని ఆవర్తనం ప్రభావంతో అటు తెలంగాణలోనూ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వాతవారణ శాఖ అధికారుల ప్రకారం.. రాష్ట్రంలోని సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ, జనగామ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో మరికొద్ది సేపట్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. అలాగే వర్షాల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడా సంభవిస్తాయని తెలిపింది.అలాగే వర్షాల సమయంలో గంటకు 40 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. అంతేకాదు ఈ జిల్లాల్లోని ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దని తెలిపింది.

## అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రకృతి బీభత్సం.. ఐదుగురు సైనికులు గల్లంతు



- అరుణాచల్ ప్రదేశ్‌లో 2 వేర్వేరు విపత్తు ఘటనలు
- కొండచరియలు విరిగిపడి నలుగురు కూలీలు మృతి చెందినట్లు అనుమానం
- ఆకస్మిక వరదలో ఐదుగురు ఆర్మీ జవాన్లు గల్లంతు
- భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నష్టం

## ప్రాణం ఉన్నంతవరకు బీఆర్ఎస్‌తో కలవను: కల్వకుంట్ల కవిత

- షోకాజు నోటీసు లేకుండానే పార్టీ నుంచి పంపించారని ఆవేదన
- రాబోయే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా
- బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడతామని ప్రకటన
- కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదని జోస్యం



## నల్సార్ విద్యార్థులకు క్షమాపణ చెప్పిన బీసీఐ చైర్మన్

- ఎన్‌రోల్‌మెంట్‌ను నిలిపివేస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై విచారం వ్యక్తం చేసిన బీసీఐ
- బీసీఐ చర్య అనవసరమని తప్పుపట్టిన సుప్రీంకోర్టు
- శాంతియుత నిరసన విద్యార్థుల హక్కు అని స్పష్టం చేసిన ధర్మాసనం
- సీజేఐ రాకను విద్యార్థులు వ్యతిరేకించడంతో మొదలైన వివాదం




## 'ఆయన చెప్పింది నిజమే'.. రాజగోపాల్ రెడ్డికి కేటీఆర్ మద్దతు!

- అవినీతిపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- 5 లక్షల ఇంటికి 500 నిబంధనలంటూ మండిపాటు
- భారీ దోపిడీ జరుగుతోందని ఆరోపణ
- రాజగోపాల్ మాటలతో ఏకీభవిస్తున్నానన్న కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. అభివృద్ధి పేరుతో కొందరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకుంటున్నారని రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ అన్నారు. పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5-6 లక్షలు ఇవ్వాలంటే ప్రభుత్వం 500 నిబంధనలు పెడుతోందని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. అదే సమయంలో పెద్ద మొత్తంలో దోపిడీ జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. రాజగోపాల్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై నేరుగా విమర్శలు చేశారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారిపై

(మిగతా 2వ పేజీలో)



### హార్మూజ్‌పై ఆధిపత్యం ఎవరిది?

## అమెరికాకు ఇరాన్ గట్టి హెచ్చరిక

- అమెరికా యుద్ధ నౌకలతో తమను భయపెట్టలేరన్న ఇరాన్
- జలసంధి తెరవడం, మూసివేయడం తమ నిర్ణయమేనని ప్రకటన
- ఇరాన్ ఓటమి తర్వాత హార్మూజ్‌ను అమెరికా భూభాగంగా ప్రకటిస్తామన్న ట్రంప్
- అణ్వాయుధ సామర్థ్యాన్ని ధ్వంసం చేయడమే తమ లక్ష్యమని వెల్లడి
- అమెరికా చెబుతున్న స్వేచ్ఛాయుత రాకపోకల వాదనను ఖండించిన ఇరాన్

## నల్గొండ నా ఊపిరి.. అభివృద్ధే నా ధ్యేయం: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

- నల్గొండలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కోమటిరెడ్డి
- తన శ్వాస ఉన్నంత వరకు జిల్లా ప్రజల కోసమే పనిచేస్తానన్న మంత్రి
- జిల్లాలో నీటి కష్టాలు తీర్చే బాధ్యతను తాను తీసుకుంటానని వ్యాఖ్య



# స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన- స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్





మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

రామంతపూర్ స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆవరణలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థిని లు పాల్గొన్నారు

# తాజ్ పూర్ గ్రామంలో ఘనంగా 80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన-సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్



యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణలో ప్రభుత్వాదేశానుసారం తల్లి పాల వారోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి 'గ్రామసభ' ఏర్పాటు తరువాత వేడుకలు ప్రారంభించడం జరిగింది. తాజ్ పూర్ లో ఈ రోజు 80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పండుగ వాతావరణం లో గ్రామంలో పలు చోట్ల జాతీయ జెండాల ఆవిష్కరణ చేయడం జరిగింది. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ జాతీయ పతాకావిష్కరణ చేసి ఈ యొక్క వేడుకలను ప్రారంభించడం జరిగింది.. తదుపరి అంగన్వాడీ కేంద్రం, గాంధీ చౌరస్తా,పలు యువజన సంఘాలకు సంబంధించిన జాతీయ జెండాలను సంబంధిత నిర్వాహకులు ఆవిష్కరించడం జరిగింది... తదుపరి 80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి స్థానిక ఎం పి యు పి పాఠశాల లోని కళాతోరణంలో సభా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది... ఈ సభకు గౌరవ అతిధులు గా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ పాఠశాల శాశ్వత దాత సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు

### సభను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ

ఎందరో మహనీయుల త్యాగ ఫలితం ఈ స్వాతంత్ర్యం అని, వారిని స్మరించుకునే ఈరోజు కుల మత ప్రాంతీయ బేధాలు లేకుండా భారతదేశం మొత్తం జరుపుకునే ఎంతో గొప్ప పండుగ రోజు అని,వారి అడుగుజాడల్లో మనందరం నడిచి సమాజంలో మన వంతు కర్తవ్యం బాధ్యతగా వ్యవహరించాలని, మహాత్మా గాంధీ చెప్పినట్టుగా గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని, గ్రామ స్వరాజ్యం మన హక్కుఅని, గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడు మాత్రమే దేశ అభివృద్ధి జరిగి స్వాతంత్ర్య కల సాకారమైనట్టుగా భావించాలని, దేశ అభివృద్ధి లో యువత ప్రతి విషయంలో తోడ్పాటును అందించాలని గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం ఎంతో ముఖ్యమైనదని,మన ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలతో అధునాతన పద్ధతులతో విద్యను బోధించడం జరుగుతుందని విద్యార్థినీ విద్యార్థులు యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని,



తనవంతు సహాయ సహకారాలు పాఠశాలకు మరియు గ్రామానికి ఎల్లవేళలా ఉంటాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

### సామాజికవేత్త, పాఠశాల శాశ్వతదాత డా, ర్యాకల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ

మన పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలల కన్నా మెరుగైన విద్య ను అందించాలని ఎంతో గొప్పగా అధునాతన పద్ధతులలో,కార్పొరేట్ స్థాయి వసతులతో పునరుద్ధరణ చేసామని, ప్రతి పేదవాడికి నాణ్యమైన విద్యను అందించే ఆలోచన తో నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం భోదన ,విద్యార్థులకు కావలసిన ఆటో సౌకర్యం, నోటు పుస్తకాల పంపిణీ, యూనిఫాం పంపిణీ, సరైన మధ్యాహ్న భోజనం, తమ (ఆర్ ఎస్ కె) ఫౌండేషన్ ద్వారా సమకూరుస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి... ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పాలకవర్గ సభ్యులు,యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు 80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఎంతో చక్కగా ఉపన్యాసాలు చేశారు... ఈ వేడుకలో ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు,ఏ ఏ పీసీ చైర్మన్ వరిగంటి రమ్య, వైస్ చైర్మన్ బొమ్మారపు అనురాధ,వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహమ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మీ బాలరాజు, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, స్థానిక వార్డు సభ్యులు షేక్ అహ్మద్, ఉపాధ్యాయ బృందం, పల్లెపాటి రామస్వామి,అంగన్వాడీ టీచర్ ఊర్మిళ , ఆశ కార్యకర్త అరుణ,గ్రామపెద్దలు,పురప్రముఖులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు,సిబ్బంది, గ్రామప్రజలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు పాల్గొన్నారు..

# కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన- సామాజికవేత్త డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్



మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

వనస్థలిపురం పల్లవి గార్డెన్ కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రధాన కార్యాలయం ఆవరణలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా కృష్ణా గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సామాజికవేత్త, డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధికారులు, సభ్యులు పాల్గొన్నారు



# పద్మశాలి యువజన సంఘం అధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 15జగిత్యాల జిల్లా రాయికల్ పద్మశాలి సంఘ భవనంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సేవా సంఘం అధ్యక్షుడు భోగ రాజేశం,మునిసిపల్ చైర్మన్ కటకం రవీందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, కౌన్సిలర్లు ఎలిగేటి లతిక అనిల్, వేముల మౌనిక రాము,మచ్చ గంగ లక్ష్మి కుమారుడు శేఖర్ హాజరయ్యారు. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు భోగ రాజేశం జ్యోతి ప్రజ్వలన చేశారు. మాజీ చైర్మన్ మోర హాన్మండ్లు పూజా కార్యక్రమం చేసిన అనంతరం యువజన సంఘం అధ్యక్షుడు సామల్ల సతీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం జరిగిన సభలో మునిసిపల్ ఛైర్మన్ కు, కౌన్సిలర్లకు సేవా సంఘం, యువజన అధ్యక్షులు, కార్యవర్గం తో కలిసి ఘనంగా సన్మానం చేశారు ...ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు సంఘం సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అందరం ఐకమత్యంతో ఉంటూ దేశ భక్తి కలిగి ఉండాలన్నారు పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. సంఘ సభ్యులకు పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ పద్మశాలి ల గుర్తింపు కోసం ఛైర్మన్ గారితో కలిసి పట్టణం లో చేనేత విగ్రహానికి పూర్తి సహకారాన్ని అందించి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అని అన్నారు..ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు మోర హన్నండ్లు, సామల్ల గోపాల్, ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్, ప్రధాన కార్యదర్శులు కడకుంట్ల నరేష్, క్యాషియర్ అడేపు నర్సయ్య, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్, కోశాధికారి బొమ్మకంటి నవీన్, ఉపాధ్యక్షులు సింగని సతీష్, సహాయ కార్యదర్శులు గంట్యాల ప్రవీణ్, అనుమల్ల, అష్టమ వాడ పెద్దలు, మాజీ అధ్యక్షులు, పదాధికారులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# చెరుకుపల్లి లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## పదవ తరగతి విద్యార్థులకు నగదు బహుమతి పంపిణీ



డిండి (గుండ్లపల్లి) ఆగష్టు 15 వార్త మిర్రర్ చెరుకుపల్లి గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించి సర్పంచ్ మీసాల రామచంద్రయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ ప్రజలకు 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామాభివృద్ధికి శక్తివంచన లేకుండా ప్రయత్నం చేస్తున్నానని గ్రామస్తులు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు రాబోయే రోజుల్లో మన గ్రామపంచాయతీని మరింత ముందుకు తీసుకెళ్లి ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి నా వంతు ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ చిరంజీవి, ఉప సర్పంచ్ బొడ్డు చిట్టెమ్మ పాండు, వార్డు సభ్యులు ఆలేటి చిన్నయ్య వింజమూరు వెంకటేశు కాశమ్మ ఎల్లమ్మ సుధాకర్ శ్రీను గ్రామ పెద్దలు మల్రెడ్డి లక్ష్మమ్మ రాములు జంగయ్య రామ్ రెడ్డి తదితర గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరు అయ్యారు. గత సంవత్సరం పదవ తరగతి లో మొదటి మార్కులు సాధించిన వారికి నగదు బహుమతి 2016 రూపాయలు,ద్వితీయ మార్కులు సాధించిన వారికి నగదు బహుమతి 1016 రూపాయలను అందచేశారు. పాఠశాల లా అభివృద్ధికి నా వంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తానని బాగా చదివే పిల్లలకు ఇలాగే ప్రోత్సాహకాలు అందిస్తానని రాబోయే రోజుల్లో పిల్లలకు కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తామని చెప్పి అన్నారు. మాజీ ఎంపీటీసీ తూము వసపతమ్మ కూడ మొదటి బహుమతి 3016రూపాయలు ,రెండవ బహుమతి 2016రూపాయలు ,మూడవ బహుమతి 1016 రూపాయలు అందజేశారు.



# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి సహకారంతో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

సంస్థాన్ నారాయణపురంఆగస్టు 15( వార్త మిర్రర్): నారాయణపురం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులతో కలిసి మహాత్మ గాంధీ ,చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు తదుపరి స్వీట్లు, మిఠాయిలు పండ్లు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి మేధోకృషి, దూరదృష్టితోనే భారత రాజ్యాంగం రూపుదిద్దుకుందని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ వర్ధిల్లుతుండటం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛతో పాటు న్యాయం, సమానత్వం, గౌరవం కల్పించిందని గుర్తుచేశారు. ప్రజాస్వామిక, గణతంత్ర, లౌకిక, సార్వభౌమ భారతదేశం మరింత అభివృద్ధి చెంది ప్రగతి పథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాస మల్ల యాదయ్య. అక్బర్ అలీ. సిలువేరు నరసింహ. బైకనినరేందర్ యాదవ్.చెక్క నరసింహ. రత్తుపల్లి యాదయ్య.అంతటిస్వామి.చిలువేరుజున్ను. మినుగుగోపాల్. దుర్గంముత్యాలు. గుండమల్లబాలకృష్ణ. ఏనుగు అంజయ్య. సురపల్లిమోహన్. గౌస్ మొద్దీను .దుర్గంబిక్షం.శంకర్. ఉపాధ్యాయులు బాలగోని యాదయ్య. శ్రవణ్. తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

## బీకే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళి కృష్ణ యాదవ్

సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 15( వార్త మిర్రర్) నారాయణపురంవిద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని బి.కె యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళి కృష్ణ యాదవ్ అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మరియు బాలిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే ఆటలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులు బీకే యాదవ్ ఫౌండేషన్ ద్వారా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు సురపల్లి వెంకటేష్, పందుల యాదగిరి,ఫౌండేషన్ సభ్యులు రాసాల యాదయ్య, పాషా, ఉప్పల రవికుమార్, ప్రధానోపాధ్యాయులు రమాదేవి, రఘుమా రెడ్డి పాల్గొన్నారు.

# ట్రినిటీ హైస్కూల్లో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 15చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్లో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ ఉజ్జీని మంజుల జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అయనా మహిళలపై దాడులు దౌర్జన్యాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి.స్వాతంత్రం కొరకు తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా పోరాడిన యోధుల అమరవీరుల గురించి ఒకసారి స్మరించుకోవాలని అన్ని అన్నారు. విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు యోగ విన్యాసాలు పిరమిడ్ ఆకారం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన గుత్త సుఖేందర్ రెడ్డి





యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మొదటగా జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ భువనగిరిలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తదుపరి భువనగిరి ఇంటర్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గుత్తా సుకేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఏఎస్, జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్, భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీవాణి, గ్రంథాలయ అధ్యక్షులు అవైస్ చిష్టీ, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.కార్యక్రమం క్రమశిక్షణతో కూడిన పోలీసు కవాతుతో ప్రారంభమైంది. అనంతరం ముఖ్య అతిథి గుత్తా సుకేందర్ రెడ్డి గారికి పోలీసు సిబ్బంది ఘనంగా పరేడ్ గౌరవ వందనం సమర్పించారు.తదుపరి జాతీయ పతాకాన్ని గౌరవ వందనాలతో ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రాంగణమంతా దేశభక్తి భావంతో నిండిపోయింది.విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి, జాతీయ సమైక్యత, భారతీయ సంస్కృతి, వైవిధ్యంలో ఏకత్వాన్ని ప్రతిబింబించాయి.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర్య సమరయోధులను, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన అమూల్యమైన త్యాగాలను అధికారులు, ప్రజలు కృతజ్ఞతతో స్మరించారు.ప్రజా సేవలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ విశేష సేవలందించిన పోలీసు సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్య అతిథి ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వారి కృషిని అభినందించారు అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రముఖులు సందర్శించి, ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.దివ్యాంగుల సంక్షేమం, సామాజిక సమగ్రతను ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు వీల్‌చైర్లను పంపిణీ చేశారు.అదేవిధంగా మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి, ఆధునిక సాంకేతికత వినియోగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో మహిళలకు డ్రోన్లు, మిల్లెట్ వాహనాలను పంపిణీ చేశారు.ఈ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జాతీయ సమైక్యత, ప్రజాసేవ, భద్రత, మహిళా సాధికారత, దివ్యాంగుల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ యంత్రాంగం మరియు పోలీసు శాఖ నిబద్ధతను చాటిచెప్పాయి. యాదాద్రి భువనగిరి పోలీస్ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సంక్షేమం, సామాజిక భద్రత మరియు సమాజ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.త్యాగాలతో సాధించిన స్వాతంత్ర్యం... సేవతో సాధించే అభివృద్ధి... ఐక్యతతో కాపాడుకునే భారతదేశం

# సెవెన్ హిల్స్ కాలనీలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## స్వాతంత్ర వేడుకలకు హాజరైన ముద్దగోని రామ్మోహన్ గౌడ్





మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

ఎల్ బి నగర్ మన్సురాబాద్ భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పిసిసి మాజీ కార్యదర్శి,ఎల్ బి నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ మన్సూరాబాద్ సెవెన్ హిల్స్ కాలనీలో, కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు... ఈ సందర్భంలో కాలనీ అధ్యక్షులు కత్తుల రాంబాబు, ప్రధాన కార్యదర్శి కిషోర్ బాబు, బోగోజు మధు, ఉపాధ్యక్షులు వెంకటేష్, సాయికృష్ణ,అజయ్ రామ్మోహన్,సరస్వతి, ఇందిర శేఖర్ గౌడ్ రమేష్,చంటి వెంకటేశ్వర్లు సతీష్ కమలాకర్ తదితరులున్నారు...



# ప్రతి విద్యార్థి ఛత్రపతి, నేతాజీ, భగత్ సింగ్ ల మారినరోజే మనకు నిజమైన స్వాతంత్రం........ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్

## డిగ్రీ చేసి చెత్తను తీసుకెళ్ళే అశోక్ ని సన్మానించిన సేవా ఫౌండేషన్





శంకర్ పల్లి మున్సిపల్ ఆగష్టు 15 వార్త మిర్రర్

భారత జెండా రెపరెపల కోసం ప్రాణాన్ని ఇచ్చిన దేశభక్తుల చరిత్రను నేటి యువతీ, యువకులు ఆదర్శంగా తీసుకున్నా రోజే మనకు నిజమైన స్వాతంత్రమని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు, భాజపా ఎండోమెంట్ సేల్ ధార్మిక రంగారెడ్డి రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్ నరేష్ కుమార్ (సతీష్ కుమార్) పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం నాడు శంకర్పల్లి లోని సేవా ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఘనంగా జాతీయ పథకాన్ని ఆర్ నేష్ కుమార్ ఎగరవేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి, నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ రుద్రమదేవి, త్యాగాలతో మనకు స్వాతంత్రం లభించిందని అలాంటి వారి సేవలను ఎప్పటికీ కూడా మనం మర్చిపోవద్దు అని తెలిపారు. దేశం అంటే మట్టికాదో దేశం అంటే మనుషులు అన్నా నిజాన్ని ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉంది. జై జవాన్ జై కిసాన్ అనే నినాదం ప్రతి ఒక్క భారతీయుడు అనుక్షణం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎందుకంటే భారత సరిహద్దుల్లో జవాన్ మనల్ని రక్షిస్తున్నాడు ఆ జవాన్ కడుపు నిండడానికి రైతు శ్రమిస్తాడు. కాబట్టి లాల్ బహదూర్ శాస్త్రి మన దేశానికి అందించిన గొప్ప నినాదం అని తెలిపారు. అది ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకొని ఒక రుద్రమదేవిలా, ఒక చత్రపతి శివాజీల, ఒక అల్లూరి, ఒక భగత్, ఒక నేతాజీలు మారి ఈ సమాజాన్ని బాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవా ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ వేనేంద్ర చారి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎం నాగమణి మాజీ వార్డ్ మెంబర్ టీచర్ కళావతి శేఖర్ వెంకటేష్, శేఖర్, మురళి కృష్ణా, శివ శంకర్, రామ్ లక్ష్మన్, కార్తీక్, మధు, రాంపల్, జంగయ్య, రాములు గౌడ్ నరసింహ మూర్తి, విద్యార్థిని, విద్యార్థులు, కాలానివాసులు, సేవా ఫౌండేషన్ అభిమానులు, అనంతరం డిగ్రీ చదువుకొన్న అశోక్ అనే యువకుడు బ్రతుకుదెరువు కోసం ఇంటింటికి వెళ్లి చెత్తను తీసుకోని కూలిగ పని చేస్తున్న అశోక్ ను జెండా పండుగరోజు సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ శాలువా కప్పి గౌరవించారు.

## ఎస్.ఆర్. డిజీ స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు......




మాదాపూర్ వార్త మిర్రర్ : ఎస్.ఆర్. డిజీ స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరుణ రెడ్డి డీ. జీ.ఎం. హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, డ్యాన్సలు, ప్రసంగాలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా గిర్వాణి జోనల్ ఇంచార్జి, అర్చన ప్రిన్సిపాల్ , గ్రామజీ ఏ. జీ. ఎం.లు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.వేడుకల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కోర్టు ఆవరణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

కల్వకుర్తి, ఆగస్టు 15, వార్త మిర్రర్ ప్రతినిధి:-

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి కోర్టు ఆవరణలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ముదిగొండ రాజు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు షాంపూరి మల్లేష్, ప్రధాన కార్యదర్శి జమీల్ అహ్మద్, సీనియర్ న్యాయవాదులు వెంకట్ రెడ్డి, బి. అమరేందర్, చిందం కృష్ణయ్య, భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్ రాజు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే జూనియర్, సీనియర్ సివిల్ కోర్టుల సూపరింటెండెంట్లు పార్వతమ్మ, సత్యం, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఆవరణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.....



మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎస్‌హెచ్‌ఓ కె.వి. సుబ్బారావు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో డి.ఐ. పి. రమేష్, ఎస్‌ఐలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.దేశ రక్షణతో పాటు ప్రజలకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ఎప్పుడూ ముందుంటామని పోలీస్ సిబ్బంది తెలిపారు.



## 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ సిబ్బందికి సేవా పతకాలు





యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖకు చెందిన పలువురు పోలీస్ సిబ్బందిని వారి విశిష్ట సేవలు, అంకితభావం, విధి నిర్వహణలో ప్రతిభకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక సేవా పతకాలతో సత్కరించారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ప్రజలకు సేవలందించడంలో విశేష కృషి చేసిన పోలీస్ సిబ్బందికి ఈ అవార్డులు అందజేశారు.

ఉత్తమ సేవా పతకం -- 1

హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ యాదగిరి, ఆలేరు పోలీస్ స్టేషన్

సేవా పతకం -- 5 ఎస్ ఐ తకియుద్దీన్, రాజాపేట పోలీస్ స్టేషన్

హెడ్ కానిస్టేబుల్ హబీబుద్దీన్, క్లూస్ టీమ్

హెడ్ కానిస్టేబుల్ రాములు, డి ఎ ఆర్ హెడ్‌క్వార్టర్స్, భువనగిరి

హెడ్ కానిస్టేబుల్ సంతోష్ రెడ్డి, డి ఏ ఆర్ హెడ్‌క్వార్టర్స్, భువనగిరి

కానిస్టేబుల్ రమేష్, డి ఏ ఆర్ హెడ్‌క్వార్టర్స్, భువనగిరి అవార్డులు అందుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పి అక్షాన్ష్ యాదవ్ అభినందించారు. వారి అసాధారణ కృషి, క్రమశిక్షణ, అంకితభావం, విధి పట్ల నిబద్ధతను ప్రశంసించారు.ఇలాంటి పురస్కారాలు పోలీస్ సిబ్బందిలో మరింత స్ఫూర్తిని నింపడంతో పాటు, ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలను అందించేందుకు ప్రోత్సాహాన్ని కలిగిస్తాయని ఎస్పీ పేర్కొన్నారు.సేవా పతకాలు అందుకున్న సిబ్బందికి యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ హృదయపూర్వక అభినందనలు తెలిపింది. ప్రజాసేవలో వారు అందించిన విశిష్ట సేవలను ప్రశంసించింది



## గణేష్ టెంపుల్ ఆవరణంలోని శ్రీనివాస హోటల్ చౌరస్తాలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### స్వాతంత్ర వేడుకలకు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన బద్దం వినోద్ రెడ్డి

ఎల్బీనగర్ 15 ఆగస్ట్80 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను వనస్థలిపురంలో ఘనంగా నిర్వహించారు. బం బం బాబా భక్తుడు, సంఘ సేవకులు బద్దం వినోద్ రెడ్డి టీం సభ్యులు, మరియు వనస్తలి శబరిమల అయ్యప్ప స్వామి సేన ఆధ్వర్యంలో గణేష్ టెంపుల్ ఆవరణంలోని శ్రీనివాస్ హోటల్ చౌరస్తాలో అత్యంత అంగరంగ వైభవంగా జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో బం బం బాబా భక్తుడు, సంఘ సేవకులు బద్దం వినోద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేస్తూ వారి చిత్రపటాలకు వినోద్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రేష్ఠ శివ, సైదులు, సతీష్, వాటర్ నాగరాజు, నర్సింహ,వినోద్, చారి, రఘుపతి రాజు, ధనంజయ, నర్సింగ్, మారెం శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ నాయుడు, ఫణి రాజు, ఓంకారం, రవీంద్ర, సుదీర్ రెడ్డి, అశోక్ రెడ్డి, సుబ్బరాయుడు, కళ్యాణ్, సుబాష్, రామరాజు, శ్రీ రామ్, మైక్ నాగరాజు, పాండు రెడ్డి, చిన్న కె సి అర్.లక్ష్మణ్, శ్రీనివాస్, చెంద్రి తదితర సభ్యులు పాల్గొన్నారు.

# జెపల్లిలో ఘనంగా జాతీయ పండుగ

కల్వకుర్తి, ఆగస్టు 15, వార్త మిర్రర్ ప్రతినిధి: జెపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అమీనా అశోక్ రాథోడ్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను, త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఐక్యత, సమానత్వం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యువకుడి రక్తదానం




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 15

జగిత్యాల జిల్లా మేడిపెల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పర్నకొండ రజిత ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం ఎమర్జెన్సీ లో రక్తం అవసరం ఉండగా కుటుంబ సభ్యులు అదే గ్రామానికి చెందిన పింజరి గణేష్ కి తెలుపగా గణేష్ అతని మిత్రుడు అయినా కిష్టంపేట గ్రామ 9 వ వార్డు మెంబర్ అయినా రాజు మ్యాకల కి సమాచారం ఇవ్వగా వెంటేనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్ళి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజు ని కుటుంబ సభ్యులు కిష్టంపేట ఉపసర్పంచ్ చాంద్ పాషా, వార్డు మెంబర్ మ్యాకల పురుషోత్తం, అభినందిచారు.

## ఓయూలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్, ఆగస్టు 15: ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ హోమ్‌లో మూడు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓయూ వీసీ ప్రొ. కుమార్ మొలుగారం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి ఉత్సాహంతో వేడుకలను నిర్వహించారు.



# యంగ్ స్టార్ యూత్ సభ్యులకు ఘన సన్మానం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 15

80 వ స్వాత్రంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసిన యంగ్ స్టార్ యూత్ సభ్యులను ఉపసర్పంచ్ చాంద్ పాషా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల అంజయ్య, వార్డు సభ్యులు మ్యాకల పురుషోత్తం, మ్యాకల రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# వనస్థలిపురం నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

మన వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

వనస్థలిపురం నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం ఆవరణలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు, వనస్థలిపురం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రవీందర్ నాయి స్వతంత్ర సమరయోధుల స్త్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆసియాల సాధనకు ప్రతి ఒక్కరు విషయాలని తెలిపారు.

### "ఐక్యతే మన బలం -- సంఘ అభివృద్ధే మన లక్ష్యం"

ఈ బ్రాహ్మణ సంఘం కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ నూతన కమిటీ బాధ్యతలు చేపట్టి, మన శ్రీ శ్రీ శ్రీ రేణుకాయల్లమ్మ దేవాలయ నిర్మాణాన్ని ఇప్పటికే రెండో అంతస్తు వరకు తీసుకువెళ్లడం ఎంతో అభినందనీయం.దేవాలయ నిర్మాణ పనులు కొనసాగుతూనే ఉన్నప్పటికీ, మన సంఘ సభ్యుల సమావేశాలు నిర్వహించుకోవడానికి, అన్నప్రసాద కార్యక్రమాలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి తగిన భవనం లేకపోవడంతో, మన సంఘ భవన నిర్మాణం కూడా చేపట్టాలని నిర్ణయించాము. శ్రావణ మాసం మొదటి శనివారం, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ శుభసందర్భంగా, మన సంఘ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందకరమైన విషయం.ఈ కార్యక్రమానికి విచ్చేసిన సంఘ పెద్దలందరికీ, ఫౌండర్స్‌కు, గౌరవాధ్యక్షులకు, జనరల్ బాడీ సభ్యులకు, యువ నాయకులకు మరియు ప్రతి ఒక్క సంఘ సభ్యునికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు రాపర్తి రవీందర్ నాయి, నూతన జనరల్ సెక్రటరీగా గడ్డం సత్యనారాయణ, క్యాషియర్‌గా కె. నరసింహ నాయీ, జనరల్ బాడీ సభ్యులు, ఫౌండర్స్ యమరియు గౌరవాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు




# రాయికల్ ప్రెస్ క్లబ్ జాక్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 15జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ (జాక్) కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వారి త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పేర్కొంటూ, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు సింగని శ్యాంసుందర్, ఉప అధ్యక్షులు యాచామనేని కిరణ్ రావు, సంయుక్త కార్యదర్శి తిరుమల శంకర్, సీనియర్ పాత్రికేయులు నాగమల్ల శ్రీకర్, పటేల్ నరేందర్, బొంగోని శ్రీనివాస్ వాసం లింబాద్రి, ఇమ్మడి విజయకుమార్, అనుపురం లింబాద్రి గౌడ్, జితేందర్, కల్లెం శ్రీనివాస్, ఓరుగంటి భీమరాజశీ, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, మాణిక్యం గంగాధర్, గన్నవరం గంగాధర్., మల్లేశం, గంట్యాల ప్రవీణ్, అనుమల్ల చంద్రతేజ, తదితరులు పాల్గొన్నారు.



# చిలకలగూడలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చిలకలగూడ గాంధీ విగ్రహం వద్ద టీడీపీ సీనియర్ నాయకుడు చిరంజీవిరాజు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు జగదీష్ గౌడ్, రామారావు, విక్రమ్, ఆలెక్స్, పరిటాల విజయ్‌కుమార్, నాయుడు, శేషిరేఖ, మురళి, పిట్ల శంకర్ ముదిరాజ్, వెంకటస్వామి, శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

# పంచ పరివర్తనతోనే యువత దేశ నిర్మాణం, రక్షణలో కీలక పాత్ర పోషించాలి...

## హిందూదేశ రక్షణకై యువత 25 సంవత్సరాల లోపల వివాహం చేసుకుని కనీసం ముగ్గురు పిల్లలను కనాలి...

## ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ జీ..






వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 15

వ్యక్తిలో మార్పు వచ్చినప్పుడే కుటుంబంలో, సమాజంలో, దేశంలో పరివర్తన సాధ్యమవుతుందని ఆర్‌ఎస్‌ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ జీ అన్నారు. దేశ నిర్మాణం, రక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని, సంఘ స్ఫూర్తితో క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాయికల్ ఖండ కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయ ఫంక్షన్ హాల్‌లో ఆరవ ఉత్సవంగా యువ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన లింగం శ్రీధర్ జీ యువతకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మన పతనానికి మనమే కారణం. మనలో మార్పు వచ్చినప్పుడే దేశంలో మార్పు వస్తుంది" అన్నారు. కులం, ప్రాంతం, వ్యక్తిగత ప్రయోజనాలకు పరిమితం కాకుండా దేశం కోసం ఆలోచించే చైతన్యం యువతలో రావాలని సూచించారు. దేశానికి నష్టం జరిగినప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించే బాధ్యతను కలిగి ఉండాలన్నారు. సంఘ్ ప్రతిపాదిస్తున్న పంచ పరివర్తనలో కుటుంబ ప్రబోధన్, సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ, పౌర విధులు ప్రధాన అంశాలని తెలిపారు. కుటుంబంలో ప్రేమ, ఆప్యాయత, పెద్దల పట్ల గౌరవం, పిల్లల్లో సంస్కారాలను పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం, సమాజంలో సోదరభావం పెంపొందించుకోవాలని అన్నారు. హిందూ సమాజ భవిష్యత్తు, కుటుంబ వ్యవస్థ బలోపేతం కోసం యువత బాధ్యతాయుతమైన కుటుంబ జీవనాన్ని స్వీకరించాలని, 25 ఏళ్లలోపు వివాహం చేసుకుని కనీసం ముగ్గురు పిల్లలను కనడం ద్వారా హిందూ దేశ రక్షణకు, హిందూ కుటుంబ వ్యవస్థకు బలం చేకూర్చాలని సూచించారు. వ్యక్తి నిర్మాణం, క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక ఐక్యత కోసం డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ సంఘ్ శాఖను 1925 విజయదశమి రోజు ప్రారంభించారని తెలిపారు. యువతలో దేశభక్తి, సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందితేనే శక్తివంతమైన అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని, విశ్వగురు స్థానంలో నిలుస్తుందని అన్నారు."కుటుంబంలో మార్పు -- సమాజంలో పరివర్తన -- దేశంలో అభివృద్ధి" అనే లక్ష్యంతో పంచ పరివర్తనను ప్రతి యువకుడు తన జీవితంలో ఆచరించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని లింగం శ్రీధర్ జీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహకార్యవాహ్ డాక్టర్ సాయిమధూకర్ జీ 276 మంది యువ సమ్మేళనం లో పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ కార్యాలయంలో జెండా ఎగరవేసిన చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి

దేవరకొండ ఆగస్టు 15 వార్త మిర్రర్::దేవరకొండ మార్కెట్ కమిటీ కార్యాలయంలో 80 వ, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించడం కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని వారి ఆత్మ బలిదానాల తో వచ్చిన స్వాతంత్రం ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఎస్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారపాకుల సురేష్ గౌడ్, కిన్నెర హరికృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సిరందాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, మాజీ ఎంపీపీ జాన్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వి. దేవేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ,ట్రేడర్స్ తదితరులు పాల్గొన్నారు.





# తార్నాకలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15: తార్నాకలోని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ కేంద్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యం, నాగమయ్య, మునీర్, ఆర్.వి. శ్రీనివాస్, సుధాకర్, చంద్రశేఖర్, గిరిరాజు, రాజు, శామ్యూల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని, దేశ సమైక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# వంజరి సంఘంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15: తెలంగాణ వంజరి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండావందనం అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కాలేరు నరేందర్, కందారి వెంకటేశం, కాలేరు అమరేందర్, విజయకుమార్, సారంగ నర్సింగ్‌రావు, ఆంజనేయులు, వంజరి ప్రవీణ్, విశ్వనాథం, సత్యం, చిత్తం, రాజు తదితరులు పాల్గొన్నారు.



# విజయపురి తార్నాకలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15: విజయపురి, తార్నాకలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను బీజేపీ నాయకులు, కాలనీ వాసులు కలిసి ఘనంగా నిర్వహించారు. నాగేందర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు.ఈ వేడుకల్లో రాహుల్, నాగేంద్రరావు, ఆర్కోట్ విజయ్‌కుమార్, శ్రీనివాస్, విద్య, దుర్గాప్రసాద్‌తో పాటు పలువురు ప్రముఖులు, కాలనీ వాసులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని, దేశ ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# తార్నాకలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 15: తార్నాకలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్, పార్టీ సీనియర్ నాయకుడు గుండెల్లి మధుకర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ ఐక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# కిష్టంపేట లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 15జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ ఆకుల అంజయ్య గౌడ్ ఉత్సాహంగా జెండా ఎగురవేసి వందనం సమర్పించారు. కాపు రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కందుల రమేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రాథమికొన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే గ్రామం లోని కుల సంఘాలు, యువజన సంఘాల యువకులు, రైతులు, ప్రజలు కలిసి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్నారు.

## జై శ్రీరామ తాపీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ జెండాను ఆవిష్కరించిన అధ్యక్షులు

దేవరకొండ ఆగస్టు 15 వార్త మిర్రర్::దేవరకొండ పట్టణంలోని శ్రీరామ తాపీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి జాతీయ జెండాను అధ్యక్షులు శిరమోని రాములు ఎగరవేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరుకాగా ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పరాయి పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర సమర ఉద్యమంలో ఎందరో ప్రాణ త్యాగమే మన ఈ స్వాతంత్రం అని అన్నారు. సిద్ధించిన స్వాతంత్రంలో కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల కోసం రచించబడిన రాజ్యాంగంలో సమాన హక్కులు ప్రజా పాలన ప్రభుత్వంలో పొందడం జరుగుతుందని అన్నారు .కార్మికుల కోసం తాను ఎప్పుడూ ముందుంటారని కార్మికుల భవన నిర్మాణం కి కృషి చేయడంతో పాటు ఒక్కతాటిపై కార్మికులంతా నిలబడి కార్మిక భవనాన్ని పూర్తి చేసుకోవాలని తెలిపారు .త్వరలో ప్రారంభ ప్రారంభానికి తాను హాజరవుతానని తెలిపారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన కార్మికులకు మిఠాయిలను పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కార్యదర్శి ఉపాధ్యక్షులు కోశాధికారి మరియు సభ్యులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

